TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 63 | ఆదివారం20-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

## వాతావరణ మార్పులు అందరిపై పభావం చూపుతున్నాయి: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్



- ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీజేఐ
- పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వంతో ప్రజలు కలిసి పని చేయాలని వ్యాఖ్య
- ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యమన్న సీజేఐ

2

## కేటీఆర్ అక్కసులో అర్థం లేదు: సీతక్క



**హైదరాబాద్ :** మూసీ నది పునరుజ్జీవం పై మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణల్లో పసలేదని, ఆయన అక్కసులో అర్థం లేదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును మొదట్లో వ్యతిరేకించి కేటీఆర్..ఇప్పుడు ప్రజల ఆగ్రహానికి తలొగ్గి తాము వ్యతిరేకం కాదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, పిల్లి మొగ్గలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. మూసీ డీపీఆర్ ఎప్పుడో సిద్ధం చేసామని చెబుతున్న కేటీఆర్ పదేళ్లుగా అధికారంలో ఉండి మూసీ నీటిని కనీసం ఎందుకు శుద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. నిజంగా మూసీ ప్రక్షాళన పట్ల చిత్తశుద్ధి ఉంటే, ఇప్పుడు యూటర్న్ తీసుకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అభూత కల్పనలకు, ఆకాశానికి నిచ్చెనలు వేయడంలో కేటీఆర్ దిట్ట అని పేర్కొన్నారు.
ఎలాంటి డీపీఆర్ లేకుండానే కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు గోదావరి గోదారి పాలు చేసిన

మిగతా 2లో

# పరీక్షలు వాయిదా వేసే ప్రసక్తే లేదు

- గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి: పోలీసులకు రేవంత్ రెడ్డి సూచన
- విద్యార్థులు కూడా ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి
- పరీక్షలు తరుచూ వాయిదా వేస్తే విద్యార్థులు నష్టపోతారన్న సీఎం
- భయం వద్దు.. రియల్ రంగానికి అండగా ఉంటాం
- మూసీ బాధిత పేదలకు ఇండ్లు ఇచ్చాం
- వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాం




**హైదరాబాద్ :** మెయిన్స్ పరీక్షలు ఈనెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.కాలయాపనకు పుల్ స్టాప్ పెట్టాలని ఎగ్జామ్స్ పెడుతున్నామన్నారు. హైదరాబాద్ లోని పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ పరీక్షల కోసం ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగులు రీక్షిస్తున్నారన్నారు. ఇప్పటికే 95 శాతం మంది అభ్యర్థు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారనీ అంటూ . మరో 5 శాతం మంది డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. 563 పోస్టులకు తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి సారి జరుగుతున్న ఎగ్జామ్స్ ఇవి..31వేల మంది మెరిట్ ఆధారంగా సెలెక్ట్ చేసినట్టు తెలిపారు. ఆందోళన చేస్తున్న గ్రూపు-1 అభ్యర్థుల పై ఎలాంటి కేసులు పెట్టొద్దని పోలీసులను సీఎం ఆదేశించారు. కొందరూ అభ్యర్థులు భావోద్వేగంతో ఉన్నారు. వాళ్లపై లాఠీ ఛార్జీ చేయాల్సిన అవసరం లేదన్నారు.. వాళ్ల పై కేసులు పెడితే పోటీ పరీక్షల్లో రాణించినా ఉద్యోగులకు అనర్హులు అవుతారన్నారు..

వీళ్ల గ్రూపు-1 పరీక్షలో పాస్ అయితే తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు అవుతారనీ. అభ్యర్థులపై మానవత్వంతో వ్యవహరించాలని పోలీసులకు సూచించారు రేవంత్ రెడ్డి.. "విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని కోరుతున్నాను... మోసగాళ్ళ మాటలు విని మోసపోవద్దు. అలాగే పోలీసులు కూడా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని కోరుతున్నాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అకాడమీలో పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... తరుచూ పరీక్షలు వాయిదా వేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. అభ్యర్థులు గతంలో పరీక్షల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ, లైబ్రరీల చుట్టూ తిరిగే వారన్నారు.
కానీ వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు తాము సమయానికి నోటిఫికేషన్ ఇచ్చి, ఉద్యోగాలు ఇస్తున్నామని, కాబట్టి కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని నిరుద్యోగులకు సూచించారు.
నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మార్చితే కోర్టులు కొట్టి వేస్తాయన్నారు. జీవో 55 ప్రకారం వెళితే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం జరిగేదన్నారు.
ఉద్యోగాల భర్తీపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగులను వీళ్లు ఎప్పుడైనా కలిశారా? అశోక్ నగర్ వచ్చి మాట్లాడారా? ప్రగతి భవన్‌కు పిలిపించుకున్నారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.
పరీక్షల నిర్వహణ విధానాన్ని హైకోర్టు సమర్థించిందన్నారు.
"ఆక్రమణలకు పాల్పడిన బడా బాబులకు హైడ్రా ఓ భూతం, ప్రభుత్వ భూములను, నాలాలు, చెరువులను ఆక్రమించి పెద్ద పెద్ద భవంతులు

మిగతా 2లో

## 420లకు నా విజన్ అర్థంకాదు : సీఎం చంద్రబాబు

- రాజధాని అమరావతి నిర్మాణం పునఃప్రారంభం
- సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేసిన చంద్రబాబు
- అమరావతికి లక్ష కోట్లు ఖర్చవుతుందని తప్పుడు ప్రచారం చేశారంటూ ఆగ్రహం



**అమరావతి :** గత ఐదేళ్లుగా మూలనపడిన రాజధాని అమరావతి పనులు నేడు మళ్లీ పట్టాలెక్కాయి. సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేయడం ద్వారా సీఎం చంద్రబాబు అమరావతి పునర్ నిర్మాణానికి నేడు తెరలేపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశామని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని వెల్లడించారు. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు... కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారని ఎద్దేవా చేశారు."నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు... తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా

మిగతా 2లో

## ఓపెన్‌లో బిసి, ఎస్‌సి,ఎస్‌టిలకు ప్రవేశం లేకుండా చేయడం సరికాదు: హరీష్ రావు



**సిద్దిపేట:** నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వ వికృత దాడిని ఖండిస్తున్నానని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండిపడ్డారు. భారత రాజ్యాంగం ఆధారంగా నడుస్తామని, రిజర్వేషన్లు అమలు అవుతాయని, రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ల అమలులో రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారని విమర్శలు గుప్పించారు. కెసిఆర్ హయాంలో జిఒ 55 అమలు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం జిఒ 29 తీసుకొచ్చారని, ఈ జిఒతో ఎస్ సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. 29 జిఒతో పైతరగతుల మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. సిద్ధిపేటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతారని, వారి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని హరీష్ రావు ధ్వజమెత్తారు.
భారత రాజ్యాంగం భగవద్గీత అని రేవంత్ చెబుతున్నారో..
ఆ రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయడం లేదని

మిగతా 2లో

## ఆపన్నులకు ఆత్మీయ భరోసా

- విశాఖలో లోకేష్ ప్రజాదర్బార్
- విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్
- ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అర్జీలు స్వీకరణ



2

## ప్రతి నియోజకవర్గానికి 4వేల ఇందిరమ్మ ఇళ్లు.. మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ :** ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలివిడతగా 3500 నుంచి 4వేల ఇళ్లను మంజూరు చేయబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మిస్తామని తెలిపారు.కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు, ఎలాంటి తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ఈ ప్రభుత్వ ఆశయమన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన

మిగతా 2లో

## మిషన్ భగీరథలో వేల కోట్లు మింగేశారు

- మంత్రి కోమటిరెడ్డి
- నల్గొండలో ఫ్లోరైడ్ పెరిగింది
- ఈ పాపం కేసీఆర్‌దేనన్న మంత్రి



2

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY

ఆదివారం20 అక్టోబర్ 2024

# పరీక్షలు వాయిదా వేసే ప్రసక్తే లేదు

కట్టినోళ్లపై హైడ్రా ఓ అంకుశం, మదపుటేనుగులను అణచటానికి ఈ హైడ్రా అంకుశంలా పనిచేస్తుంది. కొందరు దీన్ని అడ్డుకోవాలని, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌ను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు " అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ చార్మినార్ వద్ద శనివారం రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.

**ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని కుట్ర..**

రాష్ట్ర ఆర్థిక మూలలను దెబ్బ తీయాలని కొంతమంది కుట్ర చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దు.. అండగా ఉంటానని హామీ ఇస్తున్నా అని సీఎం స్పష్టం చేశారు. "మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు, అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు"అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో మగ్గిపోతున్న పేదలకు ఇండ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం జనాన్ని గుండెల్లో పెట్టుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు గుండెలు బాదుకుంటున్నారని విమర్శించారు.

**బిల్లా రంగాలు వచ్చినా బుల్డోజర్లు ఆగవు..**

ఈ బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. అక్కడికి ఇక్కడికి కాదు.. జన్వాడ ఫామ్ హౌస్‌కు పోదాం పదా, గులాపూర్ నాలాను ఆక్రమించి కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా?, ఈ ఫామ్ హౌస్‌కు బుల్డోజర్ వస్తుందనే ఇక్కడ వీళ్లు డ్రామాలు ఆడుతున్నారు. హరీశ్.. నీలాంటి చెప్పులు మోసే వారు కాదు.. ఫామ్ హౌస్‌లో పడుకున్న వాళ్లను రమ్మను నేను వస్తా. అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నా ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డ రోజులు మర్చిపోయావా?, ఫామ్ హౌసులు కాపాడుకునేందుకే ఈ బిల్లా రంగాల దొంగ ఏడ్పులు అని నిలదీశారు.

**ఫామ్ హౌస్ తర్వాతే ఎక్కడికైనా..**

మూసీ పునరుజ్జీవనం వేరు.. హైడ్రా వేరు. మూసీలో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాలాల పునరుద్ధరణ, చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రాను తీసుకువచ్చాం, బీఆర్ఎస్ వాళ్ల తాపత్రయం అంతా.. వాళ్ల ఆస్తులు కాపాడుకునేందుకే .. అక్కడికి ఇక్కడికి కాదు..

ఎప్పుడైనా ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని రేవంత్ ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్‌ల వద్దకు ఎప్పుడు రావాలో హరీశ్ చెప్పాలి. హరీశ్, కేటీఆర్ ఫామ్ హౌస్ ల విషయంపై అఖిలపక్షం పిలుద్దాం.. నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు నిగ్గు తేలుద్దాం.. ఆ తరువాత మూసీ దగ్గరకా.. ఇంకెక్కడికైనానా వెళదాం అని సీఎం రేవంత్ రెడ్డి సవాళ్లపై సవాళ్లు విసిరారు.

## వాతావరణ మార్పులు అందరిపై ప్రభావం చూపుతున్నాయి : సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

**ఢిల్లీ :** మత్స్యకారులు, రైతులు, సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్లై రచించిన 'ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం అక్టోబర్, డిసెంబర్‌లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్రంతో పాటు ప్రజలు కలిసి పని చేయాలన్నారు. వాతావరణంలో మార్పులతో అన్ని వర్గాలు నష్టపోతున్నాయన్నారు. వాతావరణ మార్పు సంపన్నులను మాత్రమే ప్రభావితం చేయడం లేదని, సమాజంలోని వారందరికీ నష్టమే అన్నారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఏ రాష్ట్ర పర్యావరణాన్ని పరిరక్షిస్తుందన్నారు. అడవులను, వన్యప్రాణులను రక్షించాలని నిర్దేశిస్తుందన్నారు. ఆర్టికల్ 51ఏ(జీ) ప్రకృతిని రక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని చెబుతోందన్నారు.

## ఆపన్నులకు ఆత్మీయ భరోసా

**విశాఖపట్నం :** విశాఖలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై స్వయంగా మంత్రిని కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఎలాంటి ఆధారం లేని తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయనగరం జిల్లా బొద్దూరుకు చెందిన వావిలపల్లి హేమలత కోరారు. ఏపీ టూరిజం కార్పొరేషన్‌లో తనకు ఉద్యోగం కల్పించాలని బొద్దూరుకు చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డీఎస్సీ 1998 టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుచేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని విశాఖకు చెందిన దేవగుప్త రమేష్ కోరారు. మీ-సేవ సీఎస్ సీ సెంటర్ లాగిన్ ఐడీని పునరుద్ధరించాలని గొల్లలపాలెంకు చెందిన కే.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి విక్రయించి తమను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని విశాఖకు చెందిన ఆర్.లక్ష్మి కోరారు. దివ్యాంగురాలైన తన కుమార్తెకు గత ప్రభుత్వం పెన్షన్ నిలిపివేసిందని, తిరిగి పునరుద్ధరించాలని విశాఖకు చెందిన పుక్కళ్ల అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## మిషన్ భగీరథలో వేల కోట్లు మింగేశారు

**హైదరాబాద్ :** నల్గొండలో ఫ్లోరైడ్ పెరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ కింద ₹6 వేల కోట్లు ఖర్చు పెట్టినట్టు చెబుతున్నవాళ్లు.. అందులో ₹5 వేల కోట్లు దోచుకున్నరని మంత్రి ఆరోపించారు. నల్గొండ ఫ్లోరైడ్ పాపం కేసీఆర్‌దేనని మంత్రి విమర్శించారు. నల్గొండలో శనివారం మీడియాలో మాట్లాడుతూ.. నల్గొండ ప్రజలు రెచ్చగొడితే రెచ్చిపోయే వాళ్లు కాదన్నారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు నాటకాల రాయుడని, పొద్దున లేస్తే పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి తాను, రేవంత్ రెడ్డి పైకొచ్చామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లాంటివి కట్టామని ఎన్నో ఎంఎన్‌సీ సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఏర్పడ్డాయని అన్నారు.

## కేటీఆర్ అక్కసులో అర్థం లేదు: సీతక్క

బీఆర్ఎస్ నేతలకు డీపీఆర్ గురించి మాట్లాడే కనీస అర్హత లేదని స్పష్టం చేశారు. తామే మూసీ ప్రక్షాళనను మొదలు పెట్టామని ఓ వైపు గొప్పగా చెబుతూనే మరో వైపు మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును ఎందుకు వ్యతిరేకించాల్సి వస్తుందో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు నాంపల్లి, ఖైరతాబాద్ మండలాలకే పరిమితమైన హైదరాబాద్ నగరాన్ని నలదిక్కులా విస్తరించి విశ్వ నగరంగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే అని తెలిపారు.

వండిన కుండలాంటి హైదరాబాద్‌ను వడ్డించుకు తిన్నది టిఆర్ఎస్ నేతలు కాదా అని మంత్రి సీతక్క ప్రశ్నించారు.

రాజధాని హైదరాబాద్ నగరానికి పురుడు పోసిన మూసీని కాపాడుకోవడానికి తమ ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మంత్రి సీతక్క పునరుద్ఘాటించారు. మూసీకి పునరుజ్జీవం పోసే మహా యజ్ఞంలో ఎవరికీ అన్యాయం జరగదని వెల్లడించారు. ముంబైలో జరిగిన సమావేశానికి హాజరైన సీతక్క : నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం ఏఐసీసీ నియమించిన సీనియర్ పరిశీలకుల సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.

ముంబైలోని తిలక్ భవన్‌లో జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వార్ రూమ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, మాజీ సీఎంలు అశోక్ గెహ్లాట్, భూపేష్ భగెల్, చన్నీ, పృధ్వీరాజ్ చవాన్, మహారాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ రమేష్ చన్నితల, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నానా పటోలె, ఎంపీ వర్షా గైక్వాడ్ తదితర సీనియర్ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 420 లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు

ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్ అనే నినాదం ఉండేది. ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని... తమ వద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం.

అమరావతిని పట్టుకుని శ్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. వర్షాలకు చెన్నై, హైదరాబాద్ లో నీళ్లొచ్చాయి. బెంగళూరులో జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్లు వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు. అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా. 1,631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది... నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు... అరాచకం శాశ్వతం కాదు... మనం చేసే మంచి పనులే శాశ్వతం. అమరావతిలో గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు.రాజధాని అమరావతి నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భవన ప్రాంగణంలో మంత్రి నారాయణతో కలిసి చంద్రబాబు పూజా కార్యక్రమం నిర్వహించారు. సీఆర్‌డీఏ కార్యాలయం పనుల ద్వారా రాజధాని నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది. రూ.160 కోట్లతో నాడు ఏడు అంతస్తుల్లో కార్యాలయ పనులను సీఆర్డీఏ చేపట్టింది. ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

సీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించింది. మొత్తం 3.62 ఎకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ 7 భవనాన్ని 2,42,481 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనుంది. భవనం నిర్మాణం కోసం ఇప్పటివరకూ రూ.61.48 కోట్ల ఖర్చుపెట్టింది. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సిస్టమ్స్, ఇతర వర్క్స్ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నాయి. బ్యాలెన్స్ పనుల పూర్తికి రూ.160 కోట్లు ఖర్చు అవుతుందని సీఎం తెలిపారు. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి అని చంద్రబాబు అన్నారు. ఒక రాష్ట్రం.. ఒకే రాజధాని అని మరోసారి సీఎం తెలిపారు. ఇక వైజాగ్‌ను ఆర్థిక రాజధానిగా చేస్తామన్నారు. అలాగే కర్నూల్‌లో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.


## ఓపెన్‌లో బిసి, ఎస్ సి, ఎస్ టిలకు ప్రవేశం లేకుండా చేయడం సరికాదు: హరీష్ రావు

ప్రశ్నించారు. టాప్ మార్కులు వచ్చినా రిజర్వేషన్లకు అప్లయ్ చేయడం వల్ల నష్టం జరుగుతోందని, ఓపెన్ లో వచ్చిన వారికి రిజర్వేషన్లు పరిగణించొద్దని హరీష్ రావు కోరారు. దళితులకు, బిసిలకు, బలహీన వర్గాలకు అన్యాయం చేయడమే కాంగ్రెస్ పాలసీనా? అని అడిగారు. దళిత వర్గానికి చెందిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, కాంగ్రెస్ లో ఉన్న దళిత, బలహీన, మైనార్టీ వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సిఎం రేవంత్ రెడ్డిని నిలదీయాలని కోరారు. యూపిపి ఎస్ సి లో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయని, కానీ టిపిపిఎస్ సిలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఓపెన్ లో బలహీన వర్గాలకు ప్రవేశం లేకుండా చేయడం సరికాదని, హక్కులు కాపాడాలని పిల్లలు రోడ్ల మీదకు వస్తె ఉక్కుపాదంతో అణచి వేయడం మంచిది కాదని హరీష్ రావు సూచించారు. విద్యార్థుల ఆర్తనాదాలతో అశోక్ నగర్ అల్లడుతోందని, టెర్రరిస్టులతో, సంఘ విద్రోహ శక్తులతో వ్యవహరించినట్లు వ్యవహరించడం సరికాదని చురకలంటించారు.

సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు అంత కఠినంగా, కర్కశంగా విద్యార్థులతో ప్రవర్తిస్తున్నారో అర్థం కావడం లేదని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మాటలు చెప్పి పిల్లలను రోడ్డు మీదకు తీసుకొచ్చిందని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిందని, ఒక్కటైనా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు నింపుతామన్నారని ఇప్పటి వరకు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు. కనీసం రెండు లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ అయినా ఇచ్చారా? అని హరీష్ రావు అడిగారు.

కెసిఆర్ హయాంలో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ ప్రక్రియను పూర్తి చేసిన వాటికి కాగితాలు ఇవ్వడం తప్ప రేవంత్ చేసింది ఏమీ లేదన్నారు. ఓట్లు వచ్చినప్పుడు కాదు అని, రేవంత్ రెడ్డికి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా ఇప్పుడు అశోక్ నగర్ కు వెళ్ళాలని సూచించారు. పోలీస్ బలగాలు, లాటి ఛార్జీలు, ఇనుప కంచెలతో విద్యార్థుల్ని అణచి వెద్దామనుకుంటే మరింత ఉధృతం చేస్తామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల గొంతుక అవుతానన్న ఎంఎల్ సి కోదండరాం ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని, కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి రాగానే గొంతు మూగపోయిందా? అని ఎద్దేవా చేశారు. కోదండరాం, రియజ్, ఆకునూరి మురళీ, నవీన్ లాంటి వాళ్ళు ఉద్యోగాలు పొందారని, తప్ప విద్యార్థులకు దగా మిగిలిందన్నారు. పదవులు పొందిన వారంతా అశోక్ నగర్ కు రావాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ వానాకాలం రైతులకు బంధు ఇవ్వలేదని, ఇప్పుడే తెలిసిందన్నారు. రేవంత్ రెడ్డి చెంపలేసుకుని రైతులకు క్షమాపణలు చెప్పాలని, లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణ అని చెప్పే రేవంత్ కు రైతులకు 15 వేలు ఇవ్వడానికి చేతులు ఎందుకు రావడం లేదని అడిగారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు వానాకాలం రైతు బంధు ఇవ్వాల్సిందేనని, లేకపోతే ఊరుకోమని హరీష్ రావు హెచ్చరించారు.

## ఓరి దుర్మార్గుల్లారా! తలకు గాయమై ఆస్పత్రికి వెళ్తే డాక్టర్ల చేతివాటం.. ఏం చేశారంటే



**కటక్, అక్టోబర్ 19:** మినీ ట్రక్కు ఢీకొని తలకు గాయమై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరితే.. అక్కడి వైద్యులు చేతివాటం చూపారు. రోగికి తెలియకుండా అతడి పొత్తికడుపులో శస్త్రచికిత్స చేశారు. మూడు రోజుల తర్వాత సదరు రోగి మరణించాడు. అతడి పొత్తి కడుపుపై ఆపరేషన్ చేసిన గుర్తులు ఉన్నాయని, ఒంట్లో అవయవాలు దొంగిలించి ఉంటారని మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పోస్టుమార్టం నిర్వహించేందుకు పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీశారు. వివరాల్లోకెళ్తే.. అక్టోబర్13న బాబులాదిగల్ అనే ఓ వ్యాపారి తన భార్య, కుమారుడితో కలిసి మోటార్ సైకిల్‌పై రాంపూర్‌కు వెళ్తుండగా.. ఓ మినీ ట్రక్కు వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాబులాదిగల్ తలకు బలమైన గాయమైంది. దీంతో కుటుంబసభ్యులు అతణ్ని కటక్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 3 రోజుల తర్వాత అక్టోబర్ 16న మృతి చెందాడు. మూడు రోజులుగా తలకు అయిన గాయం కోసం మాత్రమే చికిత్స పొందుతున్నాడని అందరూ అనుకున్నారు. కానీ ఖననం చేస్తున్న సమయంలో మృతుడి పొత్తికడుపుపై కత్తితో కోసినట్లు గుర్తులు గమనించి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్యం పేరిట సదర ఆస్పత్రి వైద్యులు తమ తండ్రి శరీరంలో అవయావాలను దొంగిలించారని, అందుకే ఎటువంటి పోస్ట్‌మార్టం నిర్వహించకుండానే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారని మృతుడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అక్టోబర్ 17న కంధమాల్ జిల్లా బలిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని టికారాబాజు వద్ద శ్మశాన వాటికలో కుటుంబసభ్యులు అతని మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. అవయవ చోరీపై మృతుడి కుమారుడి ఆరోపణలపై మేము దర్యాప్తు చేస్తున్నాం. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే అన్ని వివరాలు తెలుస్తాయ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ సుశాంత్ సాహు తెలిపారు. మరోవైపు తమ ఆసుపత్రి వైద్యులు ఎలాంటి తప్పు చేయలేదని, బాబులాదిగల్ ఆరోగ్య పరిస్థితి గురించి అతని కుటుంబ సభ్యులకు ముందే సమాచారమిచ్చినట్లు ఆసుపత్రి యాజమన్యం మీడియాకు తెలిపారు. ఈ ఆరోపణలపై ఒడిశా ఆరోగ్య శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ్ విచారణకు ఆదేశించారు. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భువనేశ్వర్-కటక్ కమిషనరేట్ పోలీసుల బృందం విచారణ కోసం కటక్‌లోని సదురు ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించింది.

## ప్రతి నియోజకవర్గానికి 4వేల ఇందిరమ్మ ఇళ్లు.. మంత్రి పొంగులేటి

వాటా, నిధులు అడిగి తీసుకుంటామని, పెద్ద ఎత్తున రాష్ట్రానికి ఇండ్లను మంజూరు చేయాలని నిన్న హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర హౌసింగ్ జాయింట్ సెక్రటరీని కోరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పేదవాడి గురించి కనీస ఆలోచన చేయలేదని, పైన పటారం, లోపల లోటారం అన్నట్లుగా వ్యవహరించిందని విమర్శించారు.%ఘోషా మహల్ నియోజకవర్గానికి చెందిన 144 మంది లబ్దిదారులకు శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ%occ% ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టెలు పెడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించినా ఏదీ ఆగదని, పేదవాడి కన్నీరు తుడవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కాకి గోల వల్ల తమ ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీ లేదని, ఏడాది కూడా పూర్తికాకముందే తమ ప్రభుత్వంపై రోడ్డు ఎక్కడం వల్ల బీఆర్ఎస్ కే నష్టమన్నారు. రెండున్నర సంవత్సరాల తర్వాత రోడ్డెక్కినా ఒక అర్థముంటుందన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది, తమ ప్రభుత్వం చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఒక మంచి జీవితాన్ని ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం వారికి ఇండ్లు, ఉద్యోగం, ఉపాధి, కల్పిస్తే బీఆర్ఎస్ ఓర్చుకోలేక పోతోందని, ప్రభుత్వం ఏదో తప్పు చేస్తున్నట్లుగా గోబెల్ ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ కాదు, మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల జీవనోపాధి కోసం వారి జీవితాలను మెరుగు పరచడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు తమ జీవిత కాలం అదే మురికికుప్పలో బ్రతకాలని బీఆర్ఎస్ కోరుకుంటుందా అని మంత్రి ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%occ% ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందన్నారు. మూసీ పునర్జీవనంపై అనేక అభాండాలు వేస్తున్నారు.. అక్కడున్న పేదవారిని అక్కడే వదిలేస్తారా.. మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది మీరు కాదా. ఇప్పుడు వారికి డబుల్ బెడ్రూం లు కేటాయించి మెప్మా ద్వారా వారికి ఉపాధి అవకాశాలు, పిల్లలకు చదువులు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుంటే ఓర్వలేకపోతున్నారన్నారు.

తెలంగాణ ఏర్పడినప్పుడు గళ్ళల పైసలతో ఇచ్చామన్నారు. కానీ గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ బకాయిలు చేశారన్నారు. రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేసే విధంగా ప్రభుత్వం ఇబ్బందులు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తుంటే రాజకీయం చేస్తున్నారన్నారు. మీరు బాధ్యత గల ప్రతిపక్షం అయితే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వండన్నారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన ఎలా చేయాలో ప్రతిపక్షాలకు ఎలా గౌరవం ఇవ్వాలో తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజాసింగ్, శ్రీ గణేష్, ఎమ్మెల్సీలు బలమూరి వెంకట్, రహమత్ బేగ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి..! సోరెన్ కీలక ప్రకటన



జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. జార్ఖండ్ అసెంబ్లీలోని మొత్తం 81 స్థానాల్లో 70 స్థానాల్లో అధికార జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం), కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనున్నాయి. ఆ మేరకు జేఎంఎం చీఫ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ శనివారం కీలక ప్రకటన చేశారు. అయితే వీటిలో జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు ఎన్నేసి స్థానాల్లో పోటీ చేస్తాయో వెల్లడించలేదు. కూటమి పక్షాల నేతల సమక్షంలో దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన చేస్తామని హేమంత్ సోరెన్ మీడియాకు తెలిపారు.జార్ఖండ్‌లో బీజేపీతో తలపడనున్న ఇండియా కూటమిలో రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్జేడీ), వామపక్షాలు కూడా భాగస్వామ్యంగా ఉంటాయి. ఈ పార్టీలకు మిగిలిన 11 సీట్లు కేటాయించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ పార్టీలతో పొత్తుకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నట్లు హేమంత్ సోరెన్ తెలిపారు.జార్ఖండ్ అసెంబ్లీకి రెండు దఫాల్లో నవంబరు 13, 20 పోలింగ్ నిర్వహించనుండగా.. నవంబరు 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 43 స్థానాలు, కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీ చేసింది. ఇతర పార్టీలను కూడా కూటమిలో చేర్చుకుని సీర్దుబాటు చేయాల్సి ఉండటంతో ఈ సారి కాంగ్రెస్ పార్టీకి 27 నుంచి 28 స్థానాలు కేటాయించే అవకాశమున్నట్లు సమాచారం. గత ఎన్నికల కంటే ఎక్కువ స్థానాల్లో జేఎంఎం పోటీ చేసే అవకాశముందని తెలుస్తోంది. జేఎంఎం - కాంగ్రెస్ కూటమిలో చేరేందుకు కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎంఎల్), మార్క్సిస్ట్ కోర్డినేషన్ కమిటీ(ఎంఎంసీ) కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసింది.

బలమైన కూటమి కోసం ఒకట్రెండు సీట్లను ఆర్జేడీ వదులుకునే అవకాశముంది.కాగా ఎన్డీయే కూటమిలో సీట్ల సర్దుబాటు ఇప్పటికే కొలిక్కి వచ్చింది. బీజేపీ 68 స్థానాలు, ఆల్ జార్ఖండ్ స్టూడెంట్ యూనియన్ (ఏజేఎస్‌యూ) 10 స్థానాలు, జనతా దళ్ (యునైటెడ్) 2 స్థానాలు, లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ) 1 స్థానంలో పోటీ చేయనున్నాయి.

2019 అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 30 స్థానాలు, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 1 స్థానంలో గెలిచాయి. ఆ మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. బీజేపీ 25 స్థానాలకు పరిమితమయ్యింది. 2014లో ఇక్కడ బీజేపీ బలం 37గా ఉంది.

## విస్తారా విమానానికి బాంబు బెదిరింపు..! దారి మళ్లించిన అధికారులు.. ఏం జరిగిందంటే..



అక్టోబర్ 18న ఢిల్లీ నుంచి లండన్‌కు నడుపుతున్న విస్తారా ఫ్లైట్ UK17కి సోషల్ మీడియాలో సెక్యూరిటీ బెదిరింపు వచ్చింది. ప్రోటోకాల్‌కు అనుగుణంగా, సంబంధిత అధికారులందరికీ సిబ్బంది వెంటనే సమాచారం అందించారు. ముందు జాగ్రత్త చర్యగా, పైలట్‌లు విమానాన్ని ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. విస్తారా విమానానికి బాంబు బెదిరింపు..! దారి మళ్లించిన అధికారులు.. ఏం జరిగిందంటే..విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంది. తాజాగా విస్తారా విమానానికి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.

లండన్-ఢిల్లీ విస్తారా విమానానికి శనివారం ఉదయం బాంబు బెదిరింపులు సమాచారం అందింది. దీంతో అప్రత్తమైన అధికారులు ఆ విమానాన్ని జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు.. ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని విస్తారా ఎయిర్‌లైన్స్ ఓ ప్రకటనలో వెల్లడించింది. సెక్యూరిటీ ఏజెన్సీల నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాత విమానం తిరిగి గమ్యస్థానికి పంపించనున్నట్టుగా విస్తారా ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. విమానం మొత్తం క్షుణ్ణంగా తనిఖీ చేశాక.. ఎటువంటి ప్రమాదం లేదని అధికారులు తేలిపారు. అనంతరం విమానం లండన్‌కు బయలుదేరింది.

# ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

## క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. శనివారం జిల్లాలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహిం చిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు ఎస్పీ అశోక్ కుమార్ బహుమతులు అందించారు. ఈ క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మరియు బెస్ట్ బ్యాట్స్ మెన్ గా ప్రెస్ టీం నుండి మహేష్ ,బెస్ట్ బౌలర్ గా పోలీస్ టీం నుండి ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్ ను లభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసు లు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిం దని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రఘునందన్, ఉమ మహేశ్వర్,రంగారెడ్డి, సిఐలు వేణుగోపాల్,కృష్ణ రెడ్డి, ఆరీఫ్ అలీ ఖాన్, ఆర్ఐ వేణు, ఎస్ఐలు, పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన జగ్గసాగర్ యువతి




**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలోని గోపిడి రక్షిత అనే యువతి ఎంబిబిఎస్ సీటు సాధించడంపై జగ్గసాగర్ గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ...మా గ్రామానికి చెందిన రక్షిత ఎంబీబీఎస్ సీటు సాధించడంలో రాబోయే రోజుల్లో మా గ్రామంలో కూడా మెరుగైన వైద్యం అందుతుందని గ్రామస్థులు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో పాటు అందరు కలిసి రక్షితను సన్మానించారు. ఈ సందర్భంగా రక్షిత మాట్లాడుతూ..మా గ్రామంలో నాకు సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని గోపిడి రక్షిత అన్నారు.

# లిక్కర్, బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఎస్పీ అవినాష్ కుమార్ కు వినతి పత్రం



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామ అభివృద్ధి కమిటీలో ఉన్న డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్న గ్రామ అభిభృది కమిటీని రద్దు చేసి కమిటీలో ఉన్న 9 లక్షల 25 వేల రూపాయలు స్వాధీనం చేసుకోవాలి మరియు అక్రమంగా అమ్ముతున్న మందు కళ్ళు, తెల్లకళ్ళుతో పాటు బెల్ట్ షాప్ పై చర్య తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు విఠల్ కాంబ్లే, లక్ష్మణ్,భోజన్న, లక్ష్మణ్, దేవన్న సాయన్న, బాబు, పోషన్న, ముత్తన్న, లింగం, దేవేందర్ నవీన్, తదితరులు పాల్గున్నారు.

# హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసన



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**భైంసా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం అరికట్టాలని విశ్వహిం దూ పరిషత్ బజరంగ్ దళ్ డిమాండ్ చేశారు. శనివారం భైంసా పట్టణంలో భారీ వ్యాధి నిర్వహించి ఎస్పీ అవినాష్ కుమార్, ఆర్డిఓ కోమల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు మన రాష్ట్రంలో జరుగుతున్న దేవాలయాన్ని మీద విగ్రహాన్ని జరుగుతున్న కాని మన ప్రభుత్వం అరికట్టాలని కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మాదిగలు యుద్ధానికి సిద్ధం కావాలి

### -ఖమ్మం కేంద్రంలో ఈ నెల 25 మాదిగల ధర్మ యుద్ధ మహాసభ ను విజయవంతం చేయండి

### - ఈనెల 25 న ఖమ్మంకు మందకృష్ణ మాదిగ రాక

**మధిర (మన వెలుగు) అక్టోబర్ 19 :**మధిర నియోజకవర్గ పట్టణ కేంద్రంగా ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి,ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం మధిర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండూరు రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుంది. అని ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియమకాలు నియమిస్తూ మాదిగలను మోసం చేస్తూ మాలలకు వత్తాసు పలుకుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మాదిగల యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం ఇవ్వడం జరిగింది జరిగింది ఈ నెల 25న కృష్ణ మాదిగ గారు ఖమ్మం పట్టణమునకు విచ్చేస్తున్నారని జరిగే ఈ మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా సభ కు ముఖ్య నాయకులు కార్యకర్తల జిల్లా సదస్సుకు విద్యార్థులు మేధావులు ఉద్యోగస్తులు కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శీను మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు నూకల నాగేశ్వరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ



ఎమ్మార్పీఎస్ చింతకాని మండల అధ్యక్షులు చిర్రా ఉపేంద్ర మాదిగ ఎంఎస్పి మధిర మండల నాయకులు రాయబా రపు దాసు మాదిగ ఎమ్మార్పీఎస్ చింతకాని మండల నాయకులు చాట్ల రాజేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ సీనియర్ నాయకులు పార్షపు అనొక మాదిగ గట్టి గుండె కిషోర్ మాదిగ కంచర్ల ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ మధిర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమాను లు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు





**మధిర (మన వెలుగు) అక్టోబర్ 19 :**మధిర మండలం రాయపట్నంకు చెందిన మార్నీడు వెంకటయ్య స్వల్ప అస్వస్థతతో ఉండటం తో వారిని పరామర్శించినారు. రాయపట్నంలో దూలిపాటి వీరయ్య చౌదరీ తల్లి సంవత్సరీక కార్యక్రమం కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మడుపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి తాత దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,రైతు నాయకులు చావా వేణు, రాయపట్నం మాజీ సర్పంచ్ తిమోతి, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనమయ్య,పరిస శ్రీనివాసరావు, నాగబాబు తదితర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనరు.

# భూమి పూజ చేసి పనులను ప్రారంభిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**కుభీర్ మండల కేంద్రంలో 4.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కుభీర్ మండల కేంద్రం నుండి మహారాష్ట్ర సరిహద్దు తోటంబా తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ సభ్యుడు పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేసి పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముధోల్ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం కుభీర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ 120 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఈ కార్యక్ర మంలో తహశీల్దార్, మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీపీ లు , బీజేపీ మండల అధ్యక్షులు, తాజా మాజీ, సర్పంచు లు ,ఎంపీటీసిలు, మండల నాయకులు , బీజేపీ కార్యక ర్తలు , రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలలో బహుమతి పొందిన భైంసా వికాస్ హైస్కూల్

### - హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్ డ్రామా పోటీలలో విజయం

### - విద్యార్థుల గుర్తించిన ప్రిన్సిపాల్ గాంధారి రాజన్న

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**రాష్ట్రస్థాయి ఎస్సిఈఆర్టి ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో అన్ని జిల్లాలతో పోటీపడి, భైంసా వికాస్ హైస్కూల్ కన్సోలేషన్ బహుమ తిని పొందడం జరిగింది. ఈ పోటీలలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు. భైంసా పట్టణంలో గల వికాస్ హైస్కూల్ విద్యార్థులు, విద్య, మనస్విని, చందు, కిషోర్, కమలేష్, సూర్య ప్రకాష్, గంగ ప్రసాద్లు పోటీలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. వీరి ప్రతిభను గుర్తించి వీరికి ప్రోత్సాహక బహుమతి లభించడం ప్రధానమైన విషయమని ప్రిన్సిపల్ గాంధారి రాజన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాంధారి రాజన్నతోపాటు ఉపాధ్యాయురాలు రత్న మరియు సైన్సు ఉపాధ్యాయుడు మధుకర్ కూడా పాల్గొన్నారు. సైన్స్ డ్రామా పోటీలలో నిర్మల్ జిల్లా ప్రోత్సాహక



బహుమతి పొందినందుకు జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి వారికి అభినందనలు తెలియజేశారు.

# ఈ నెల 27న జగిత్యాలకు రానున్న మంద కృష్ణమాదిగ

## ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభ విజయవంతం చేయండి

**జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 19 :** జగిత్యాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథుల ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం మాదిగ, ఎమ్మార్పీస్ జిల్లా సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, మాదిగ హాజరై మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉప కులాల ప్రజలను ఏకం చేసి,ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి, అలుపెరుగని పోరాటం చేసిన ఘనత మంద కృష్ణమాదిగ ది అన్నారు. అయితే నిండు తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఎస్సి వర్గీకరణను మొట్టమొదట తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తాం ,అని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి దాదాపు 3నెలలుగా కమిటీల పేరిట మాదిగలను మోసం చేస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టడం ముమ్మాటికి మాదిగలను మోసం చేయడమే అని అన్నారు. వర్గీకరణ అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ముఖ్యమంత్రి మొండి వైఖరి నిరసనగా, ఉమ్మడి జిల్లాల్లో మాదిగల ధర్మ యుద్ధ మహాసభ



నిర్వహిస్తున్న సందర్భంగా, మంద కృష్ణమాదిగ ఈనెల 27న జగిత్యాల వస్తున్నారని, కావున ఉమ్మడి జిల్లాలో ఉన్న మాదిగ మరియు మాదిగ ఉపకులాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, నియోజకవర్గ ఇన్చార్జి నక్క సతీష్ ,కో ఇన్చార్జి పోడేటీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధనకై ఎమ్మెల్సీ బరిలో సిపియస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**తెలంగాణ రాష్ట్రంలోని రెండు లక్షల పైచిలుకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ ను సాధించడమే తన ధ్యేయ మని,అందుకై మండలి ఎన్నికల బరిలోకి దిగుతున్నామని ఎమ్మెల్సీ అభ్యర్థి సిపిఎస్ నాయకులు కృష్ణారావు అన్నారు. వచ్చే సంవత్సరం మార్చిలో జరిగే ఆదిలాబాద్ – కరీంనగర్ – మెదక్ నిజామాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో సి.పి.ఎస్.ఉద్యమకారుడునైన తనను గెలిపించి మండలికి పంపాలని అధ్యాపకులను కోరారు. స్థానిక మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. గత పుష్కరకాలంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని కోరుతూ తమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని, ఆ పోరాటాల ఫలితంగా గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్ సాధించామని ఆయన అన్నారు. అయితే పూర్తి పాత పెన్షన్ సాధనాకై ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలువబో తున్నామని ఆయన అన్నారు.రెండు లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల పాత పెన్షన్ కోసం తన 20 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని వదిలేసి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలవబోతున్నానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారంగా తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ,వైస్ ప్రిన్సిపల్ సత్యనా రాయణ, లెక్చరర్లు ప్రభాకర్ రెడ్డి , గోవర్ధన్, బాలాజీ , నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ కుమార్ నియమకం

### హర్షం వ్యక్తం చేసిన ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్



**మధిర (మన వెలుగు) అక్టోబర్ 19:**107 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్.యం కుమారును నియమించటాన్ని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) పక్షాన స్వాగతిస్తున్నామని ఎంఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ మాదిగ పేర్కొన్నారు.పరిపాలన అనుభవం, సీనియారిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అకాడమిక్ పరంగా అన్ని అర్హతలు కలిగి ఉన్న డైనమిక్ ప్రొఫెసర్. నూతన వైస్ ఛాన్సులర్ యం.కుమారుకు శుభాకాంక్షలు తెలిపారు.

## వంతెనను ఢీకొని యువకుడు మృతి



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**భైంసా మండలం దెగాం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాస్తర్ సాయినాథ్ (34) అనే ఆటో డ్రైవర్ మృతి చెందాడు. యూరియా బస్తాలతో భైంసా నుండి బాసర వెళ్తున్న సాయినాథ్ ఆటోను వంతెన వద్ద అదుపు తప్పి కల్వర్టును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం క్షణంలోనే సాయినాథ్ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు మృతదేహాన్ని భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించి, శవపరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**తానుర్ మండలం బేల్తాడ చెక్పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలలో గంజాయి అడ్డుపడ్డట్టు ముదోల్ సీఐ తెలిపారు నిర్మల్ కు చెందిన సుధాకర్ దీపక్సింగ్ మహారాష్ట్ర నుండి కాలినడకన వస్తున్నారు అక్కడ పోలీసులు తనిఖీ చేస్తూ ఉండడం గమనించి వారు పారిపోవడనుకి ప్రయత్నం చేశారు దానిని గమనించిన పోలీసులు వారిని పట్టుకో వడం జరిగింది వారి దగ్గర 500 గ్రాముల గంగయ్య పాల్గొని చేసుకున్నారు వారిపై కేసులు నమోదు చేశారు.

## గోల్ హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు




**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :** మెట్ పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ ఆలయంలో ఆలయ పురోహితుడు మదన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా మరియు దండకం పారాయణం నిర్వహించారు పూజ అనంతరం తీర్థప్రసాదాల వితరణ చేశారు ప్రతి శనివారం సాయంకాల పూజ అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని ఆలయ పురోహితుడు మదన్ శర్మ అన్నారు హనుమాన్ చాలీసా పాఠనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బతుకమ్మ వేడుకల్లో మాజీ మంత్రి సతీమణి



### - బతకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

### - మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**బతకమ్మ పండగ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకా అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు పాల్గొంటున్న ప్రతి ఒక్క మహిళ సోదరికి మాజీ మంత్రి జోగు రామన్న శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేపట్టేటువంటి బతుకమ్మ సంబరాలు వాడవాడలో నిమజ్జన ఊరేగింపులు ఉత్సాహంగా కొనసాగు తున్నాయి. అందులో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న సతీమణి రమాదేవి బతుకమ్మ సంబరాలలో పాల్గొని కాలనీవాసులతో కలిసి సందడి చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక శాంతినగర్ లోని తన నివాసం నుండి మాజీ మంత్రి జోగు రామన్న సతీమణి రమాదేవి తో కలిసి బతుకమ్మను సాగనంపారు. బతుకమ్మను తలపై ఎత్తుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు.. కాలనీవాసులతో బతుకమ్మ పాటలకు స్టెప్పులు వేస్తూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నాను.. జోగు రామన్న గారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు ఆనంద జరుపుకోవాలని సూచించారు.. తెలంగాణ ఆత్మ గౌరవంగా ఈ బతుకమ్మ పండగ అని ప్రపంచ దేశాల్లో నేడు బతుకమ్మ పండుగ కీర్తించబడు తుంది అన్నారు. గత ప్రభుత్వం ఈ బతుకమ్మ పండగలకు పూర్తి ప్రోత్సాహాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు.

# 420 రాజకీయ నాయకులు అధికారంలోకి వచ్చారు

### - మాజీ మంత్రి జోగు రామన్న ఎద్దేవ

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**మోసపూరిత హామీలతో నేడు తెలంగాణ రాష్ట్రంలో 420 రాజకీయ నాయకుల ప్రభుత్వం ఏర్పడిందని తద్వారా తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,సోనియా గాంధీ జన్మదిన వేడుకలు యావత్తు తెలంగాణ ప్రజానీకానికి రైతు వ్యతిరేక దినంగా గుర్తుండి పోతుందని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల అంకాపూర్ గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమా వేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈనెల 24న ఆదిలాబాద్ పట్టణంలోని రామ్ లీలా మైదానంలో చేపట్టే ఈ నిరసన కార్యక్రమంలో రైతులు కార్మిక కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ మోసపూరిత హామీలతో 420 నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు.రైతులను ఆదివాసీ లను మోసం చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను కాలరాస్తున్నారు. ఆరు గ్యారెంటీల హామీలలో జాప్యం చేయడమే కాకుండా సంపూర్ణ రుణమాఫీ చేయకుండా రైతులను తీవ్ర ఇక్కట్లు గురి చేస్తుంది అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించడంలో పూర్తిగా విఫలమైందని. ప్రజలకు అందాల్సిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ ప్రభుత్వం పోరాడుతూనే ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న ఎండగట్టడం జరుగుతుం దన్నారు.. ఈ కార్యక్రమంలో ఘంద్రత్ రమేష్,



మెట్టు ప్రహ్లాద్, కుమ్రా రాజు, జగదీష్, పరమేశ్వర్, రమణ, ఆప్ కం గంగయ్య, జంగు బాపు, సేడం లక్ష్మణ్, వసంత్, దేవదాస్, కడప మాధవరావు.బట్టు సతీష్,కోస రవి, భీమ్రావు,సిడం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వం అని చెప్పి వంచించి రైతుల గొంతు కోసిన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్ ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ను ఇవ్వదని కెసిఆర్ గారు ముందునుండి హెచ్చరిస్తున్నారు ఈ రోజు అదే నిజమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్టుగా మంత్రి తుమ్మల కీలక ప్రకటన చేసి, రైతులను నమ్మించి గొంతు కోసిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.రైతు భరోసా కోసం ఎదురుచూసి ఎదురుచూసి కళ్ళు కాయలు కాచిన రైతులు పంటలు కోతలు కోసి కల్లాలకు వద్దకు వడ్లు తీసుకెళ్లే సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రెస్ మీట్ పెట్టి రైతు భరోసా ఈ పంటకు ఇవ్వలేమని వచ్చే పంటకు చూస్తామని ఇంత దారుణంగా రైతుల నమ్మించి గొంతు కోశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు పంటలకు ఒక పంటకు రైతు బంధు కేసిఆర్ గారే ఇచ్చిందే ఇచ్చి మీగత రెండు పంటలకు ఎగబెట్టింది ఈ రేవంత్ సర్కార్ అని అన్నారు. ఆనాడు పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి రైతులకు ఏం సమాధానం చెప్పు.. కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తే 10 వేలు కాదు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తాం, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం వంచించి మోసం చేసిందని, ఈరోజు వాళ్ళ నిజస్వరూపం బయటపడిందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. రైతులు తీసుకున్న రుణమాఫీ ఏక కాలంలో చేస్తమంటిరి అనేక వాయిదాలు పెడితిరి, రైతు భరోసా అందరికీ ఇస్తామని ఇప్పుడు చేతులెత్తేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పటికైనా రైతు లోకం ఆలోచించాలి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు విప్పాలి ఎందుకంటే ఈ కాంగ్రెస్



ప్రభుత్వం ఏ ఒక్క కార్యక్రమాన్ని అమలు చేయకుండా మాయమాటలు దొంగ మాటలు చెప్పి తప్పించుకుంటూ రోజుకొక్క మాట, పూటకొక్క మాట చెబుతున్న ముఖ్యమంత్రిగా ఆయన్నే చూస్తున్నారన్నారు.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 19 :**తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సంబంధిత జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.ఉత్తర తమిళనాడు తీరానికి సమీపంలో సముద్ర మట్టానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో అల్పపీడనం ఏర్పడింది. సోమవారం నాటికి అల్పపీడనం ఏర్పడి, 23వ తేదీ నాటికి ఉత్తర వాయువ్యానికి కదులుతుంది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జైశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, మహబూబ్నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్ , మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబలో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జైశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజి గిరి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని,అదనంగా, సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని. ప్రభావిత ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.



మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం20 అక్టోబర్ 2024

# మావోయిస్టు అగ్రనేత సుజాత అరెస్టు వార్త పచ్చి అబద్ధం







## - మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన

**హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 19 :** మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యురాలు కామ్రేడ్ సుజాత ఎలియాస్ మైనా భాయి అరెస్టయ్యిందంటూ కొద్ది రోజులుగా జరిగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. ప్రజలపై మానసిక దాడులు చేస్తూ, భయాందోళనలు సృష్టించడానికే కా.సుజాత అరెస్టు అయినట్లుగా బూటకపు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ దక్షిణ్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత ఓ ప్రకటన విడుదల చేశారు.

**ఆ ప్రకటన పూర్తి పాఠం..!**

మావోయిస్టు మహిళా అగ్రనేత సుజాతను అదుపులోకి తీసుకున్నా మంటూ పాలక వర్గాలు చేస్తూన్న బూటకపు (గోదీ) ప్రచారలను ఖండించండి.బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కగార్ పేరుతో జరుపుతున్న సాముహిక హత్యల కు- అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.

**ప్రియమైన ప్రజలారా ప్రజాస్వామికవాదులారా....!**

సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల దోడీ ప్రయోజనాలకు అడ్డంకిగా మారిన భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)ని నిర్మూలించడానికి కేంద్ర, చత్తీస్ గడ్ రాష్ట్రంలో బిజెపి, తెలంగాణలో కాంగ్రెస్ ఒక్కటై ఆపరేషన్ కగార్ ను కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా నాయకత్వంలో 11 రాష్ట్రాల ముఖ్య మంత్రులు, పోలీసు ఉన్నత అధికారులతో ప్రత్యేక సమావేశం జరిపి 2026 మార్చి వరకు మావోయిస్టులను నామ రూపాలు లేకుండా చేస్తామని డేట్ ప్రకటించారు. అందుకుగాను ఉద్యమంపై, ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటున్న వారిపై సామ,దాన, దండోపాయాలు అమలు చేస్తున్నారు. పార్టీపై దుష్ప్రచారం, అబద్ధాలు, వక్రీకరణాలు ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రజలపై మానసిక దాడులు చేస్తూ, భయాందోళనలు సృష్టించడానికి కా.సుజాత అరెస్టు అయినట్లుగా బూటకపు ప్రచారం చేస్తున్నారు. ప్రజలు భయాందోళనలకు గురి కావాలస్సిన అవసరం ఏమీలేదు. అరెస్టు దుష్ప్రాచారం ప్రభుత్వాలు పన్నిన కుట్ర మాత్రమే. విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి విప్లవ ప్రజలపై పాలక వర్గాలు ఎల్ఐసి దాడులను కొనసాగిస్తున్నాయి. అందులో భాగమే నేడు జరగుతున్న తప్పుడు ప్రచారం. పీడిత ప్రజల నాయకత్వంపై కొనసాగిస్తున్న దుష్ప్రచారాన్ని, ప్రజల్లో గందర గోళాన్ని సృష్టించడాన్ని తక్షణం నిలిపి వేయాలి. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపి ప్రభుత్వంతో కుమ్మక్కై కార్పోరేట్ల ప్రయోజనాలకు కొమ్ము కాస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చత్తీష్ గడ్ లో కార్పోరేట్ల కోసమే పని చేస్తున్నమని బాహటంగా చెప్పుకుంటున్న బీజేపి ప్రభుత్వ ముఖ్య మంత్రి విష్ణుదేవ్ సాయి పార్టీ నిర్మూలనలో క్రియాశీలంగా వ్యవహరిస్తు న్నారు.కేవలం సామ్రాజ్యవాదుల, కార్పోరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి నిరోధక పథకానికి తెలంగాణ రాష్ట్ర అనుమతులతో దామగుం డంలో విఎల్ఎఫ్ రాడార్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఫలితంగా జీవనాడి లాంటి అడవులు, అనేక ఔషధ మొక్కలు, జంతుజాలం, ఉజ్జ్వలమైనా జీవ వైవిధ్యం వింధ్వంసం కాబడుతు న్నాయి. 20 గ్రామాలు, ఈ గ్రామలలో నివసించే 60,000 వేల మంది ప్రజలు నిర్వాసితులు అయి చెల్లాచెదురు అవుతున్నారు. బస్తర్ లో పాకృతిక వనరులను కొల్లగొట్టడానికి క్యాంపులు పెట్టి ఆదివాసీ ప్రజలపై దాడులకు పాల్పడుతూ వారిని అడవుల నుండి తరిమి వేయాలనుకుంటున్నారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో పులుల పెంపకం పేరుతో టైగర్ జోన్ నిర్మాణం చేపట్టి ముందు 22 గ్రామాలను, ఆ తరువాత 56 గ్రామాలను, మొత్తంగా 78 గ్రామాల ప్రజల్ని తరతరాలుగా జీవిస్తున్న మాతృ భూమి నుండి ఖాళి చేయిస్తున్నారు. ఇంతటి మానవ హననానికి, పర్యవరణ విధ్వంసానికి పాల్పడుతున్న బ్రాహ్మణీయ హిందుత్వ పాశవిక బీజేపీ, కాంగ్రేస్ ప్రభుత్వాలు బస్తర్ లో జల్,జంగల్,జమీన్, ఆత్మగౌరవం కోసం, మా ఊళ్ళో మా రాజ్యం అంటూ అధికారం కోసం పోరాడుతున్న ప్రజలపై, పెసా (1996) చట్టాన్ని అనుసరించి గ్రామ సభను అమలు చేయాలని, హస్ దేవ్, కువ్వేమారి, సుర్జాగడ్, బైలదిల్లా, తరాల్ మెట్ట వంటి స్థానిక ప్రాకృతిక వనరులను కాపాడుకోవడానికి కార్పేట్ సెక్యూరిటీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై, పాలుతాగే పసికూనల నుండి మొదలు కళ్ళు కాన రాని ముసలి వాళ్ళ వరకు అందరిపై దాడులు చేస్తున్నారు. ప్రజలకు అండగా నిలిచిన పార్టీపై, పిఎల్జీఏపై ఆపరేషన్ కగార్ పేరుతో ఒక్క ఈ పది నెలల్లో నిర్ధాక్షిణంగా కొనసాగిస్తున్న నరహంతక ఫాసిస్టు దాడులలో 200లకు పైగా మంది మరణించారు. దండ కారణ్యంలో 6,000 వేలకు పైగా మంది నిర్దోషులు అన్యాయంగా జైళ్ళలో నిర్భంధించబడి సంవత్సరాలుగా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. పీడిత ప్రజల పట్ల నిజాయితీ లేని ఛత్తీస్ గఢ్ డబుల్ ఇంజన్ (బిజెపి) ప్రభుత్వం చట్ట బద్ధంగా పోరాడుతున్న బస్తర్ ఆదివాసి హక్కుల నాయకులైన సూరుజ్ టేకాం, పోట్టం సునీత, గజేంద్ర,సురేస్ లాంటి ప్రశ్నించే గొంతులను నొక్కేస్తుంది. ప్రజలపై జరుగుతున్న హత్యలను ఆపాలనీ, అడవులలో మొహరించిన అదనపు సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేస్తున్నామని, జనవరి 1 నాడు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని బీజాపుర్ జిల్లా ముదు వెండిలో ఆరు మాసాల చిన్నారి హత్యతో మొదలై నేటికి వారం పది రోజులకు ఒక ఊచకోత హత్యకాండను సృష్టిస్తున్నారు. హ్రా..రఘునాధనపాలెం, తులి- తులి, పాములూరు, కరున్ గడ్ ఘటనలతో మానవ సంహారాలలో ఆదివాసీ యువతను, రైతులను, విప్లవకారులను స్త్రీ-పురుష భేదం లేకుండా సామూహిక హత్యలకు పాల్పడుతున్నారు. అనేక ఘటన లలో గణనీయమైన సంఖ్యలోనే యువతను కాల్చిచంపి ఎదురుకాల్పులలో మావోయిస్టుల మరణించారని పోలీసులు కల్పిత కథలు చెపుతున్నారు. ప్రతి ఊచకోత తరువాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా వాటికి సాధికారతను కల్పిస్తూ, దోషులైన పోలీసులను మెచ్చుకుంటూ నరేంద్ర మోదీ పాలనలో మావోయిస్టు రహిత భారతం నిర్మిస్తామనీ గడువు ప్రకటిస్తున్నాడు. కానీ బాధిత ప్రజలు వారి శవాలను మోసుకొని వాస్తవాలతో ప్రపంచం ముందుకు వస్తున్నారు. పోలీసుల నేరాలను నమోదు చేయిస్తున్నారు. వారి వెంట జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు నిలిచి క్షేత్ర స్థాయి నివేదికలతో నిజాలు వెలికితీస్తున్నారు. ఆదివాసీ ప్రజలు తమ సంప్రదాయం ప్రకారం అడవుల్లోకి జీవిక కోసం అడవి మృగాల బారిన పడకుండా ఆత్మరక్షణ కోసం సాయుధంగా సంచరిస్తుంటారు. కానీ, కగార్ ప్రారంభమైన దగ్గరి నుండి అడవులలో వారి సంచారంపై అప్రకటిత నిషేధం అమలవుతోంది. గ్రామీణ ప్రజలను హత్య చేసిన అనేక సందర్భాలలో కనీసం మృతుల పేర్లయినా ప్రకటించకుండా, శవాల ముఖాలైనా అగుపడకుండా వాటిని పాల్తీన్ షీట్లతో కప్పేస్తూ గుర్తు తెలియని మావోయిస్టుల మరణం అంటున్నారు. శవాల పక్కన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం పెడుతున్నారు. కొన్ని శవాలకు గెరిల్లాల యూనిఫాంలను ఎక్కిస్తున్నారు. పోలీసుల ఈ చట్ట వ్యతిరేక చర్యలన్నీ ప్రజలు వెల్లడి చేస్తున్నారు. కాల్పులతో భీతిల్లి అడవులలోకి పారిపోతున్న రైతులు అప్పటికే పెద్ద ఎత్తున వందల సంఖ్యలో మొహరించి వున్న పోలీసుల వలలో చిక్కిపోతూ తమను కాపాడండి అని విజ్ఞప్తి చేసిన వారిని సైతం కాల్చి చంపు తున్నారు. ఊచకోతలతో ప్రజలలో పెద్ద ఎత్తున భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నారు..మన దేశ ప్రజలు ప్రభుత్వ కార్పొరేటీక రణకు, సైనీకీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఫాసిస్టు కగార్ లను నడిపినా, ఎంతటి ఊచకోతలకు పూనుకున్నా చివరకు ప్రజలు తమ న్యాయమైన,వీరోచిత పోరాటాలతో ఫాసిస్టు లెవరికైనా హిట్లర్ గతే పట్టిస్తారనీ, ప్రజలే విజయం సాధిస్తారనీ చరిత్ర మరోసారి రుజువు చేసి తీరుతుంది.దేశ, విదేశాలలోని అనేక ప్రజాహిత, ప్రగతిశీల, ప్రజాస్వామ్య, విప్లవ సంస్థలు, శక్తులు ఐక్యమై గత పది మాసాలుగా భారత ప్రజలపై, ముఖ్యంగా మధ్య భారతంలోని దండకారణ్య ఆదివాసీ, పీడిత ప్రజలపై కొనసాగుతున్న నిర్ధాక్షిణ్యమైన కార్పొరేట్ పాశవిక కగార్ సైనిక దాడులను, ఊచకోతలను నిర్ద్వంద్వంగా ఖండించండి. ప్రజా యుద్ధాన్ని కాపాడుకొండి. సైనిక కగార్ ఆపరేషన్ ను తక్షణం నిలిపి వేయాలనీ, దండకారణ్యంలో శాంతిని నెలకొల్పాలని పోరాడండి. దేశ సంపదను కాపాడుకోండని విప్లవాభివందనాలతో సమత దక్షిణ్ సబ్ జోనల్ బ్యూరో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు).

# మీరు తాగే ఛాయ్ తో ఎన్ని రూ.లక్షల కోట్ల బిజినెస్ అవుతుందో తెలుసా?

ఢిల్లీ: రంగు, రుచి, చిక్కదనం.. దీంతోపాటే వ్యాపారం.. మన టీ పరిశ్రమ విజయ రహస్యం ఏమిటి!ఉదయం నిద్ర లేవడంతో మొదలవుతుంది. రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగుతుంది. నాలిక మీద ఆ తేనీటి చుక్క పడనిదే.. కాలు కదలదు. మెదడు పనిచేయదు. ఇంకా చెప్పాలంటే అసలేమీ తోచదు. అదే టీ మహిమ. సేవించేవారికి ఇది చక్కటి పానీయం. మన దేశంలో టీ మార్కెట్ చిన్నదేమీ కాదు.ఉదయం నిద్ర లేవడంతో మొదలవుతుంది. రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగుతుంది. నాలిక మీద ఆ తేనీటి చుక్క పడనిదే.. కాలు కదలదు. మెదడు పనిచేయదు. ఇంకా చెప్పాలంటే అసలేమీ తోచదు. అదే టీ మహిమ. సేవించేవారికి ఇది చక్కటి పానీయం. మన దేశంలో టీ మార్కెట్ చిన్నదేమీ కాదు.%ప్రపంచంలో అత్యధికంగా టీని ఉత్పత్తి చేసే దేశాల్లో మన దేశానిది రెండో స్థానం. కాకపోతే మనం ఉత్పత్తి చేసే టీలో దాదాపు 80 శాతం దేశీయ అవసరాలకే వినియోగిస్తాం. దాదాపు 20 శాతం మాత్రమే ఉత్పత్తి అవుతోంది. మన దేశంలో కాఫీతో పోలిస్తే.. టీ వినియోగం ఎక్కువ. దాదాపుగా ప్రతీ ఇంటిలోనూ ఛాయ్ ప్రియులు ఉంటారు. రోజూ టీ తాగనిదే చాలామంది ఉండలేరు. నిత్యజీవితంలో వీరికి ఇది ఓ భాగంగా ఉంటుంది. మన దేశంలో సగటున ఒక్కొక్కరూ రోజుకు 3 కప్పుల టీని తీసుకుంటారని అధ్యయనాలు చెబుతున్నాయి. మన దేశ జనాభాలో దాదాపు 64 శాతం మంది టీ తాగుతున్నారని అంచనా. నిజానికి కాఫీతో పోలిస్తే టీ తాగేవారే మన దగ్గర ఎక్కువగా ఉంటారు. అందుకే ఇది సామాన్యుడి ఛాయ్ అని అంటారు.మన టీ మార్కెట్ ఎంత పెద్దది అంటే.. ఇంటి అవసరాలకు ఉపయోగించే తేయాకు ఉత్పత్తి ద్వారా జరిగే బిజినెస్ 17.55 బిలియన్ డాలర్లు. మార్కెట్ అవసరాల కోసం ఉపయోగించే తేయాకు ద్వారా జరిగే బిజినెస్ 4.84 బిలియన్ డాలర్లు. అంటే మొత్తంగా 22.39 బిలియన్ డాలర్ల బిజినెస్ జరుగుతోంది. అంటే మన దేశంలో టీ బిజినెస్ దాదాపు దాదాపు రూ.2 లక్షల కోట్లు. దేశంలో అంతర్గతంగా టీ పరిశ్రమ ఉపాధి కల్పనలో కీలకంగా వ్యవహరిస్తోంది. అదే సమయంలో విదేశీ మారకద్రవ్యాన్నీ ఆర్జిస్తోంది. దీనికి కొన్ని సవాళ్లు లేకపోలేదు. కాకపోతే వాటిని అధిగమించి ముందుకు వెళ్లడానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా ఎగుమతులు తగ్గినప్పుడు ఈ ఇండస్ట్రీ ఆదాయం గణనీయంగా పడిపోతుంది. ప్రపంచం మొత్తం మీద టీ ఉత్పత్తిని ఎగుమతి చేసే దేశాలతో పోలిస్తే.. మన దేశం వాటా 11 శాతం. ఇందులో మన పొరుగునున్న శ్రీలంక, చైనా.. అలాగే కెన్యా తరువాత మనది నాలుగో స్థానం.దేశంలో కొన్ని రాష్ట్రాల్లో తేయాకు సాగు అధికంగా ఉంటుంది. అసోం, పశ్చిమబెంగాల్.. ఈ రెండు ఫస్ట్ ప్లేసులో ఉంటాయని చెప్పచ్చు. ఇంకా అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, తమిళనాడు, నాగాలాండ్, కర్ణాటక, మిజోరం, ఉత్తరాఖండ్, మేఘాలయ.. ఇలా ఈ రాష్ట్రాలో టీ ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో చూస్తే.. మన దేశంలో మొత్తం ఉత్పత్తి అయిన తేయాకు.. దాదాపు 135 కోట్ల కేజీలు ఉంటుంది. ఇందులో ఎలాగూ దాదాపు 20 శాతం విదేశాలకు ఎగుమతి అయిపోతుంది. దీనికి ఉదాహరణగా చెప్పాలంటే.. 2021-2022 ఆర్థిక సంవత్సరంలో 20 కోట్ల కేజీల టీ ఉత్పత్తిని మన దేశం ఎక్స్ పోర్ట్ చేసింది. ప్రపంచంలో టీని ఎక్కువగా ఉత్పత్తి చేసే దేశాలపరంగా చూస్తే.. మన దేశం వాటా 23 శాతం. అందుకే ప్రపంచంలో అధికంగా తేయాకును ఉత్పత్తి చేసే దేశాలలో చైనా నెక్ట్స్ ప్లేస్ లో.. మనమే ఉంటాం.

మన దేశంలో తొలుత తేయాకును పండించింది ఈస్టిండియా కంపెనీయే. అసోంలో దీని ఉత్పత్తిని ప్రారంభించింది. ఆ తరువాత దేశంలో వివిధ ప్రాంతాలకు అది విస్తరించింది. వాతావరణం అనుకూలించడంతో కొన్ని రాష్ట్రాలు దీనిని ఎక్కువగా పండిస్తాయి. 174 సంవత్సరాల వెనక్కు వెళితే.. ప్రపంచంలో తేయాకు ఎక్కువగా ఉత్పత్తి చేసే దేశాల లిస్టును తిరగేస్తే.. అందులో కచ్చితంగా మనముంటాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ పరిశ్రమను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం కొన్ని ప్రయత్నాలు చేసింది. అందులో భాగంగా 1953లో ఓ చట్టాన్ని తీసుకువచ్చింది. దాని ద్వారా మన టీ బోర్డును ఏర్పాటు చేశారు. మన దేశంలో తేయాకు సాగును పెంచడంతో పాటు దీని బిజినెస్ ను కూడా



పెంచాలి. ఈ బోర్డు ముఖ్య ఉద్దేశం ఇదే. ఈ బోర్డు.. కేంద్రంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ కంట్రోల్ లో ఉంటుంది. ఈ టీబోర్డు తన పనిని 1954 నుంచి ప్రారంభించింది. ఈ బోర్డు ఆఫీస్ కోల్ కతా లో ఉంటుంది. దేశవ్యాప్తంగా దీనికి 17 కార్యాలయాలు ఉన్నాయి. అయితే టీ లో క్వాలిటీని పెంచడం కోసం 2021లో స్పెషల్ స్కీమ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం లాంఛ్ చేసింది. దీని ద్వారా టీ పరిశ్రమలను ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహించి కొన్ని రాయితీలిస్తుంది. దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి. కొత్త పారిశ్రామికవేత్తలను తయారుచేయడానికి అవకాశం ఉంటుంది. ఇది దేశ ఆర్థికవ్యవస్థకు ఊతమిస్తుంది.2021 చివరిలో టీ పరిశ్రమ ఆశ్చర్యపోయే ఘటన చోటుచేసుకుంది. చెప్పాలంటే.. ఈ ఇండస్ట్రీ చరిత్రే సృష్టించింది. మామూలుగా అయితే కేజీ టీపొడి ఎంత ఉంటుంది? మార్కెట్ లో ఉన్న కంపెనీ, క్వాలిటీని బట్టి రూ.1000 రూపాయిల లోపు ఉంటుంది. కానీ అసోంలోని ఓ గోల్డ్ టీపొడి గురించి తెలిస్తే మాత్రం షాకవుతారు. అది కేజీ రూ.99,999 పలకడంతో అంతా ఒక్కసారిగా షాకయ్యారు. మనోహరి గోల్డ్ గా ఈ టీ పొడి ఫేమస్. అప్పట్లో నాలుగైదేళ్లపాటు రికార్డు స్థాయిలోనే దీని రేటు ఉండేది. అక్కడ సంవత్సరానికి సుమారు 5 లక్షల కేజీల టీపొడిని ఉత్పత్తి చేస్తారు. కానీ ఈ 5 లక్షలలో కేవలం 5 కేజీలు మాత్రమే గోల్డ్ తేయాకు ఉంటుంది. దీని స్పెషల్ ఏంటంటే.. మొక్కల నుంచి తేయాకును తెల్లవారుజామున మాత్రమే తీయాలి. ఇలాంటి క్వాలిటీ తేయాకు రకాలు మన దేశంలో ఉన్నాయి. కానీ వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తే.. బ్రాండింగ్ వస్తుంది. అప్పుడు బిజినెస్ పెరుగుతుంది. దీంతో అలాంటి దానిని ఉత్పత్తి చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. భారత్ 25కు పైగా దేశాలకు టీని ఎగుమతి చేస్తోంది. అందులో ప్రధాన దేశాలను చూస్తే.. రష్యా, ఇరాన్, యూఏఈ, యూకే, జర్మనీ, చైనా ఉన్నాయి. ఇక వీటితోపాటు ఈ లిస్టులో పోలాండ్, కెనడా, సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, సింగపూర్, శ్రీలంక, కెన్యా, జపాన్, ఆస్ట్రేలియా కూడా ఉన్నాయి.మన దేశంలో టీ అంటే.. పాలు, పంచదార, టీపొడి మిశ్రమంతో తయారుచేసేదే. కానీ కొంతమంది గ్రీన్ టీ, బ్లాక్ టీ.. ఇలా రకరకాల ఛాయ్ ని టేస్ట్ చేస్తారు. మన దేశం నుంచి ఎక్కువగా ఉత్పత్తయ్యే టీ పొడి రకాలను చూస్తే.. మసాలా, గ్రీన్, బ్లాక్, లెమన్, రెగ్యులర్, హెర్బల్ రకాల టీపొడులు ఎక్కువగా ఎక్స్ పోర్ట్ అవుతాయి. ఒకవేళ మన పొరుగు దేశాలైన చైనా, శ్రీలంక నుంచి ఎగుమతులు తగ్గితే.. ఆ మేరకు మన ఎక్స్ పోర్ట్స్ పెరుగుతాయి. అయితే ఆ దేశాల ఎగుమతులు పెరిగితే.. మనపై ఆ ఎఫెక్ట్ తప్పదు. ఈ పరిస్థితి నిజంగా మారాల్సిందే. అయితే క్వాలీటీ ఉన్న తేయాకును ఎక్కువగా పండించే దేశం శ్రీలంక అనే చెప్పాలి. అందుకే దానికి ప్రపంచంలో చాలా దేశాల్లో గిరాకీ ఉంటుంది. దీనివల్లే ఆ రకాన్ని వారు ఎక్కువగా సాగు చేస్తారు. మరి మన దగ్గర అలాంటి టీపొడి లేదా అంటే.. ఉంది. కానీ చాలా తక్కువగా.. అంటే మన మొత్తం ఉత్పత్తి చేసినదానిలో దీని వాటా కేవలం 9.56 శాతం మాత్రమే. అంటే మన దేశం కూడా ఇలా ప్రపంచంలో ఎక్కువగా డిమాండ్ ఉన్న రకాల సాగుకు ప్రయత్నించాలి. అప్పుడే మన ఎగుమతులు కూడా పెరుగుతాయి. మంచి బిజినెస్ జరుగుతుంది. అది దేశీయంగా కోట్ల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే ఛాన్సుంది. ఇక దేశంలో టీ ఉత్పత్తిలో 17 శాతాన్ని సాగు చేస్తున్న దక్షిణాది రాష్ట్రాలు 3 ఉన్నాయి. అవి.. తమిళనాడు, కేరళ, కర్ణాటక.%దేశంలో తేయాకు పరిశ్రమ సుమారు 35 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తోంది. నిజానికి ఇంతకంటే ఎక్కువమందికే ఈ ఇండస్ట్రీ ఉద్యోగాలను కల్పించే అవకాశముంది. కానీ ప్రకృతిలో వస్తున్న మార్పులు, వర్షాలు, వాతావరణంలో మార్పులు.. తేయాకు సాగుపై ప్రభావం చూపిస్తున్నాయి. దిగుబడి తగ్గిపోయేలా చేస్తున్నాయి. 2022 నాటికి దేశవ్యాప్తంగా తేయాకును సాగు చేస్తున్న విస్తీర్ణం 6.19 లక్షల హెక్టార్లు. ప్రస్తుతం అయితే.. మన దేశంలో 6.40 లక్షల హెక్టార్లలో తేయాకును మనవాళు సాగు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే.. ఈశాన్య రాష్ట్రాలవారికి ఈ సాగే జీవనాధారం అని చెప్పాలి. పైగా అక్కడి టీ ఎస్టేట్స్ లో పనిచేసేవారిలో మహిళల వాటా 50 శాతానికి పైగానే ఉంటుంది. నిజానికి మహిళల వాటా ఈ స్థాయిలో ఉండడం స్వాగతించదగ్గ విషయమే అయినా.. వారి సంక్షేమం కోసం చేసిన చట్టాలు సరిగా అమలు కాకపోవడం నిజంగా ఆవేదన చెందాల్సిన విషయం. వాళ్ల జీవనం దారుణంగా ఉందని.. సాక్షాత్తూ పార్లమెంటరీ స్థాయా సంఘమే చెప్పిందంటే.. అక్కడున్నవారి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.మన దేశంలో తేయాకు సాగులో చిన్న రైతుల పాత్రను తీసేయలేం. మొత్తం ఉత్పత్తిలో 52 శాతం వాటాతో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. కానీ పెట్టుబడితోపాటు, కార్మికుల కొరత వీరిని వేధిస్తోంది. దీనికి తోడు భారీగా మార్కెటింగ్ చేసుకునే అవకాశం వీరికి తక్కువ. అందుకే ఈ సదుపాయాన్ని కల్పించాల్సిన అవసరముంది. దేశీయంగా పోటీలో నిలవడంతోపాటు అంతర్జాతీయంగా పోటీ పడాలి. అంటే ప్రపంచస్థాయిలో ఎలాంటి రకాలకు డిమాండ్ ఉందో వాటిని ఇక్కడ ఉత్పత్తి చేయగలగాలి. దీంతోపాటు ఫ్లేవర్లను పెంచాలి. వినియోగదారుల అభిరుచులు దేశాన్ని బట్టి మారిపోతాయి. వారి టేస్ట్ కు తగ్గట్టుగా ఉత్పత్తులను అందించగలిగితే.. ఎక్స్ పోర్ట్స్ పెరుగుతాయి. దీనివల్ల టీ ఇండస్ట్రీ లాభపడుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికీ తోడ్పడుతుంది. అంతిమంగా.. తేయాకును సాగు చేసే రైతులు లాభపడతారు. అది వారితోపాటు దేశానికీ మంచిదే.

మన టీ బోర్డు.. అంతర్జాతీయ ఎగ్జిబిషన్స్ లో మన స్టాల్స్ ను ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలుదారులు, వినియోగదారులతో కలిసి స్పెషల్ మీటింగ్స్ పెట్టడం, ట్రేడ్ డెలిగేషన్స్ కు చొరవ తీసుకోవడం చేయాలి. మార్కెట్ సర్వేలు చేయడం, వాటిని విశ్లేషించడం, వినియోగదారుల అభిరుచి ఎలా మారుతుందో పసిగట్టడంతోపాటు దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. అలాగే దీనికి సంబంధించిన సమాచారాన్ని తేయాకు ఉత్పత్తిదారులకు, దిగుమతిదారులకు అందివ్వాలి. ప్రస్తుతం ఇవన్నీ చేస్తున్నా.. ఈ విషయంలో ఇంకాస్త శ్రద్ధ పెడితే కచ్చితంగా టీ పరిశ్రమ ఇంకా మంచి బిజినెస్ చేస్తుందని చెప్పవచ్చు.